
నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో చెత్తను తొలగిస్తున్న మేయర్ సునీల్‌రావు, అధికారులు


3వ డివిజన్‌లో అవగాహన ర్యాలీ తీస్తున్న కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్


గంగాధర: బూరుగుపల్లిలో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

# పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- మేయర్ యాదగిరి సునీల్‌రావు
- జిల్లా వ్యాప్తంగా కొనసాగిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం
- అధికారులు, ప్రజాప్రతినిధుల శ్రమదానం


కరీంనగర్‌లోని విద్యుత్ కార్యాలయంలో పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎస్ఈ, ఉద్యోగులు

కార్పొరేషన్, అక్టోబర్ 1: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు సూచించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో గంట పాటు శ్రమదానం చేశారు. అంబేద్కర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పారిశుధ్య కార్మికులు, మెప్మా సిబ్బందితో కలిసి మేయర్ చీపురు పట్టి చెత్తను ఊడ్చి, స్టేడియం పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. అనంతరం చుట్టు పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలన్నారు. ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పారిశుధ్య కార్మికుల కృషితోనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మూడేళ్లుగా మెరుగైన ర్యాంక్ సాధిస్తోందన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్, పారిశుధ్య కార్మికులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

### డివిజన్లలో స్వచ్ఛత ర్యాలీలు, శ్రమదానం

నగరంలోని 37వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి–హరిశంకర్ రోడ్లు ఊడ్చి శుభ్రం చేశారు. డివిజన్‌లోని పలు వీధుల్లో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరిసరాలు శుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రజలు అనిత, మహేశ్వరి, శ్రీకాంత్, కిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. మూడో డివిజన్‌లో కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలు, యువకులు, కార్మికులు, సీనియర్ సిటిజన్స్ రోడ్లు ఊడ్చి శుభ్రం చేశారు. అనంతరం అవగాహన ర్యాలీ తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌స్పెక్టర్ నరోత్తమ్‌రెడ్డి, సీవో తిరుపతి, జవాన్ భాస్కర్, ఆర్పీ సభ్యులు వెన్నం ఉమ, మెంగని రజిత, లత, పద్మజ, పుష్ప, ప్రభాలత, బీఆర్ఎస్ నాయకులు సుల్తానా, బాలు, సాంబయ్య, గసికంటి శ్రావణ్, సంపతి అశోక్, మోదుంపల్లి ఆంజనేయులు, చిలుముల మహేందర్, రామంచ సతీశ్, కలీం, సాయి, లింగంపల్లి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక గంజ్ హైస్కూల్‌లో, సమీప వీధుల్లో బీఆర్ఎస్ నాయకుడు సోహన్‌సింగ్ ఆధ్వర్యంలో రోడ్లు ఊడ్చి శుభ్రం చేశారు. 59వ డివిజన్‌లో కార్పొరేటర్ గందె మాధవి ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, జవాన్ వెంకటేశ్, ఆర్పీ బీర్ల కవిత, డివిజన్ ప్రజలు, నగరపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్, అక్టోబర్ 1: జిల్లా ప్రభుత్వ ప్రధాన దవాఖాన ఆవరణలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్ కృష్ణప్రసాద్, డాక్టర్లు, సిబ్బంది శ్రమదానం చేశారు. దవాఖాన పరిసరాల్లో ఊడ్చి చెత్తను తొలగించారు.

చొప్పదండి, అక్టోబర్ 1: పట్టణంలోని తొగురుమామిడిపల్లె ఎస్సీ కాలనీలో జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థులు శ్రమదానం చేశారు. అనంతరం అవగాహన ర్యాలీ తీశారు. ప్రిన్సిపాల్ మంగతాయారు, కౌన్సిలర్ కొట్టె అశోక్, ఉపాధ్యాయులు టీఎమ్‌కే రాయుడు, ఎస్పీ అబ్దుల్ రహమాన్, కేటీ ప్రసాద్, మల్లికార్జున్, నాగేశ్వర్, ఎస్ రాధిక, ప్రియా కౌశిక్, ప్రమీల, మరియా తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి, అక్టోబర్ 1: మల్కాపూర్ గ్రామంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రమదానం చేశారు. పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ తీశారు.

ముకరంపుర, అక్టోబర్ 1: ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో ఉద్యోగులు పరిసరాలను శుభ్రం చేశారు. ఎస్ఈ వీ గంగాధర్, డీఈలు చంద్రమౌళి, కాళిదాసు, గోపీకృష్ణ, ఎస్ఏవో రాజేశం, రాజేశం, సుధీర్‌కుమార్, అంజయ్య, శ్రీనివాస్, ఏవోలు రాజేంద్రప్రసాద్, అరవింద్, రఘుపతి, సునీత, నిర్మలారాణి, స్వప్న, మునీందర్, అనిల్, జనార్దన్, కే శీను, వెంకటనారాయణ, వెంకటేశ్, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గంగాధర, అక్టోబర్ 1: మండలంలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛత అవగాహన ర్యాలీలు చేపట్టారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు రోడ్లు ఊడ్చి శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. ఎంపీడీవో ఎన్ఆర్ మల్హోత్ర, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


నగరంలో చెత్తను తొలగిస్తున్న డిప్యూటీ మేయర్ స్వరూపారాణి


ప్రధాన దవాఖానలో చెత్తను తొలగిస్తున్న సూపరింటెండెంట్


చొప్పదండి: ర్యాలీ తీస్తున్న జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్, కౌన్సిలర్, విద్యార్థులు


కొత్తపల్లి: పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు

# రూ. 255 కోట్లతో మోతె కాలువల నిర్మాణం

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- నాగిరెడ్డిపూర్‌లో ఓటీ నిర్మాణ పనులు ప్రారంభం


ఓటీ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, అక్టోబర్ 1: రూ. 255 కోట్లతో మోతె కాలువల నిర్మాణం చేపట్టి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. మండలంలోని నాగిరెడ్డిపూర్‌లో వరదకాలువ వద్ద ఓటీ నిర్మాణ పనులకు ఆదివారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు లేకుండా మోతె రిజర్వాయర్ నిర్మాణానికి రూ.1000 కోట్లతో ప్రణాళికలు చేసిందన్నారు. మోతె రిజర్వాయర్ నిర్మిస్తే సుమారు 11 గ్రామాలు ముంపునకు గురవుతాయని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో రద్దు చేయించి, రూ.255 కోట్లతో కాలువల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గంలో భూములు కోల్పోయిన రైతులకు అధికంగా పరిహారం ఇప్పించామన్నారు. కాలువలు పూర్తయితే రామడుగు, గంగాధర, చొప్పదండి మండలాల్లో దాదాపు 30 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. ఓటీల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, ఇందుకు సహకరించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ లోకిని ఎల్లయ్య, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ రామడుగు మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, సర్పంచ్ మడ్లపెల్లి గంగాధర్, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, నాయకులు పంజాల ఆంజనేయులుగౌడ్, గుజ్జుల బాపురెడ్డి, మార్కొండ కృష్ణారెడ్డి, గంట్ల వెంకట్‌రెడ్డి, కలిగేటి లక్ష్మణ్, రమణారెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందన

హౌసింగ్‌బోర్డుకాలనీ, అక్టోబర్ 1: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ఓటు అవగాహన సదస్సులో స్థానిక పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు నాటికను ప్రదర్శించి ద్వితీయ బహుమతి సాధించారు. విద్యార్థులు గోలి సాయికిరణ్, చల్ల సాయికిరణ్, ఎన్ అభిజయ్, మణిదీప్, రోహిత్, బబ్లీ లియోనారో, పసుల సాయికుమార్, కడారి సాయిచరణ్, చెప్యాల శ్రీతేజ్, రామ్‌పవన్, శ్రీనిక్, బీరవెల్లి రిషికీర్తన్‌ను పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేశ్, రశ్మిత, అనుకర్‌రావు, వినోద్‌రావు, వీయూఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, ఎస్‌వో తిరుపతిరావు, కోఆర్డినేటర్లు, గైడ్ టీచర్లు కవిత, ప్రభాకర్‌రెడ్డి, సాదుల్లా ఉన్నారు.


అధ్యక్ష, కార్యదర్శులను సత్కరిస్తున్న నాయకులు

## నియామకం

చొప్పదండి, అక్టోబర్ 1: పట్టణంలోని యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ సభ్యులు ఆదివారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహ్మద్ జహీరొద్దీన్, ఉపాధ్యక్షుడిగా బొడిగె రమేశ్, ప్రధాన కార్యదర్శిగా గుంటి శ్యామ్‌కుమార్, కోశాధికారిగా ఎలిగేటి సంజీవ్, ప్రచార కార్యదర్శిగా సింహాచలం విశ్వమోహన్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మహ్మద్ ఖాజా అలీ, జాతరగొండ శేఖర్, కడారి మోహన్, జిట్ట కుమార్, యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్మీ విశ్రాంత జవాన్‌కు సత్కారం

గంగాధర, అక్టోబర్ 1: మండలంలోని మధురానగర్‌కు చెందిన విశ్రాంత ఆర్మీ జవాన్ బక్కశెట్టి సంజీవ్‌కుమార్‌ను బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎర్రం రాజిరెడ్డి, మున్నూరుకాపు సంఘం మండల నాయకులు ఆదివారం శాలువాలతో సన్మానించారు. ఇక్కడ ముకాస నాయకులు మడ్లపెల్లి శ్రీనివాస్, సత్తు కనకయ్య, రామిడి రాజిరెడ్డి, రేండ్ల రాజిరెడ్డి, వైద భూపతి, తూం మల్లారెడ్డి, వేముల అంజి, వేముల భాస్కర్, వంగల మల్లికార్జున్, పుల్కం నర్సయ్య, సామంతుల శ్రీనివాస్, దాతు అంజయ్య, కోల లింగారెడ్డి, తిరుపతి తదితరులు ఉన్నారు.


సంజీవ్‌ను సన్మానిస్తున్న ముకాస నాయకులు

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రాంనగర్, అక్టోబర్ 1: కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ శివారులోని దర్గా సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఫకీర్‌పేటకు చెందిన మహ్మద్ అబ్దుల్ సలీం(37) వృత్తిరీత్యా మెకానిక్. మధ్యాహ్నం స్కూటీపై నగునూర్ నుంచి ఫకీర్‌పేటకు వస్తుండగా, అతివేగంగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య సగుప్తబేగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు.